# ఆహ్వానం

**గురజాడ ఫౌండేషన్ (అమెరికా) వారిచే ప్రచురింపబడుతున్న చారిత్రాత్మక త్రైమాస అంతర్జాల తెలుగు పత్రిక 'ప్రకాశిక'లో ప్రచురణ కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారి నుంచి రచనలని ఆహ్వానిస్తున్నాం.**

**'ప్రకాశిక'**లో ప్రచురణకి మీ సృజనాత్మకతని ప్రతిబింబించే **"అముద్రిత"** స్వీయ రచనలని పంపండి. కథ, కవిత, వ్యాసం, అనువాద రచన మొదలైన సాహిత్య ప్రక్రియ ఏదైనా కావచ్చును. మహాకవి గురజాడ అప్పారావు గారి ఆశయాలని ప్రతిబింబిస్తూ ప్రస్తుత సమాజం ఎదుర్కొంటున్న సమస్యల మీద విశ్లేషణ, వాటి పరిష్కారం కోసం తగిన సూచనలతో కూడిన వ్యాసాలని, పరిశోధనా పత్రాలని ప్రత్యేకించి ఆహ్వానిస్తున్నాం.

- మీ రచన మీద సర్వహక్కులూ మీవే. కానీ దయచేసి ఇంకెక్కడైనా పరిశీలనలో ఉన్న రచనలు, ఇది వరకు ప్రచురించబడిన రచనలు మరో రూపంలోనూ పంపించవద్దు.
- మీ రచనతో పాటు అది స్వీయ రచన అనీ, దేనికీ అనుకరణ, అనుసరణ కాదని, మరే ఇతర సామాజిక మాధ్యమాలలోనూ, అంతర్జాల పత్రికలలోనూ ప్రచురితం కాలేదని, అలాగే పరిశీలనలో కూడా లేదని హామీ పత్రం విధిగా జతపరచాలి.
- మీ రచనలలో ఎవరినీ కించపరిచే వ్యాఖ్యలుగానీ, విమర్శలుగానీ ఉండకూడదు.
- కేవలం యూనికోడ్ (గూగుల్, లేఖిని మొదలైన వెబ్‌సైట్‌లలో, గౌతమి మొదలైన ఫాంట్స్)లో టైపు చేసిన రచనలు మాత్రమే పరిశీలించబడతాయి. లేఖిని (https://lekhini.org/) లో టైపు చేసిన రచనలు త్వరితగతిన ప్రచురణార్హం అవుతాయి. PDF, స్కాన్ చేసిన వ్రాత ప్రతులు, తదితర పద్ధతుల్లో వచ్చిన రచనలు పరిశీలించబడవు.
- ఒక్కొక్క రచనా ప్రక్రియకు సంబంధించి ఒక రచయిత/రచయిత్రి నుంచి రెండు రచనలు మాత్రమే ఒక సంచికకి పరిశీలించబడతాయి. అంతకు మించి ఎక్కువ రచనలు పంపిస్తే ఆమోదించబడవు.
- మీ రచన పంపించే ముందు అచ్చుతప్పులు సరి చేసి పంపించండి. ఒకటికి పది సార్లు చదివి తప్పులు సవరించండి.
- కవితలు 25 పంక్తులకి మించరాదు; కథలు, వ్యాసాలు, అనువాద రచన మరియు పరిశోధనా పత్రాల నిడివి 900 పదాలకి మించరాదు.
- అనువాద రచనలు పంపించినప్పుడు మూల రచన, రచయిత వివరాలతోపాటు రచయిత లేక ప్రచురణకర్త అనుమతితో కూడిన అంగీకార పత్రాన్ని తప్పనిసరిగా జతపరచాలి.
- ఐదు వాక్యాలకు మించకుండా మీ వ్యక్తిగత, సాహిత్య పరమైన విశేషాలు, మీ ఫోటో తప్పక జతపరచాలి.
- మీ రచన అందిన తరువాత, రెండు మూడు వారాలలోపు ఎంపిక వివరాలు తెలియపరుస్తాం. రాబోయే ఏ సంచిక లో అయినా మీ రచన ప్రచురించబడవచ్చును.
- ఇది వరకు ప్రచురించబడిన ప్రాచీన, సమకాలీన రచనల పునఃప్రచురణ, అముద్రిత రచనల ప్రచురణార్హత మొదలైన అన్ని విషయాలలోనూ 'ప్రకాశిక' నిర్వాహకులదే అంతిమ నిర్ణయం.
- ప్రచురణకి సంబంధించిన అన్ని విషయాల్లోనూ సర్వ నిర్ణయాధికారాలు పత్రిక సంపాదకులవే.

**రచనలు http://www.prakasika.orgలో సమర్పించాలి.**

**అన్ని విషయాలలోనూ మమ్మల్ని సంప్రదించ వలసిన ఈ-చిరునామా editor@prakasika.org**